సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
29 గురువారం ఆగస్టు 2024 పేజీలు 08

# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## జెసి అతిథి సింగ్



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ సూచించారు. కడప నగరంలోని సచివాలయాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయాల్లో హాజరు పట్టిక, పలు రికార్డులను తనిఖీలు వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట కడప మండల తహసీల్దార్ నారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శివారెడ్డి తదితరులు ఉన్నారు.







## బిజెపిలో చేరితే నో పరేషాన్...

### బిజెపి వైపు చూస్తున్న వైకాపా నేతలు

### మరి టిడిపికి వ్యతిరేకంగా పనిచేసిన వారికి బిజెపి మద్దతా..

### అవసరం తీరాక సొంతగూటికి వెళ్లరనే గ్యారెంటీ ఏమి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఈ పార్టీ పేరు చెబితే ఒకప్పుడు ఒక్క ఓటుతో ఓటమి చెందుతామని తెలిసినా ఓటమి అయినా చెందుతాను కానీ ఆ ఓటు కోసం అడ్డదారులు తొక్కను అనే నికార్సైన నాయకులు మనకు గుర్తుకు వస్తారు. అలాగే నమ్మిన విలువల కోసం ఒక సిద్ధాంతాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ సిద్ధాంతం ప్రకారమే పార్టీ నడిపేవారు. అయితే అనేక కష్టనష్టాలతో కేవలం రెండు సీట్ల నుండి ఇప్పుడు దేశంలోనే తిరుగులేని పార్టీగా చక్రం తిప్పుతుంది. అయితే రాను రాను బిజెపి పార్టీలో సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి ఓడిపోయిన పార్టీలోని నాయకులకు పునరా వాసు కేంద్రంగా మారిపోతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు అనేక రకాల కారణాలు ఉన్నాయని పలువురు విశ్లేషకులు పలు విషయాలను తెలియజేస్తున్నారు. ఇందులో మొదటిది ఆంధ్రప్రదేశ్లో బిజెపి అంత బలంగా లేదు. దీనికి తోడు అధికార పార్టీ నాయకులు ఎవరు బిజెపి వైపు కన్నెత్తి కూడా చూడరు. రాష్ట్రంలో చరిష్మా కలిగిన నాయకులు ఎవరు ఆ పార్టీలో లేరు. దేశాన్ని ఏలుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం ఉనికి కోసం పోరాడుతూనే ఉంది. అయితే బిజెపి తమ పార్టీ బలోపేతానికి కృషి చేయకుండా కేవలం ఇతర పార్టీలోని నాయకులకు పునరావాసం కల్పిస్తూ వారిని అధికార పార్టీల నుండి రక్షించే రక్షణ కవచంగా మారిపోయిందని పలువురు చర్చించుకుంటున్నారు.

**అప్పుడు టిడిపి ఇప్పుడు వైసీపీ**

2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి చవి చూడగానే చాలామంది వైకాపాతో తమకి ఇబ్బంది వస్తుంది అనుకున్న నాయకులు బిజెపి బాట పట్టి ఐదేళ్లపాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బయ టపడ్డారు. అలాగే 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర వాటమి చెందడంతో ఇప్పుడు వైసీపీ నాయకులు కూడా తమకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బిజెపి భాటపడుతున్నారు. ఇందుకు తమకు గతంలో పరిచయం ఉన్న బిజెపి నాయకులను ప్రసన్నం చేసుకుంటూ వారికి కావలసినవి సమర్పించుకొని మరి బిజెపిలో చేరుతున్నారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి బిజెపిలో చేరితే 7లో

# మండల సమావేశమా.. మాయాజాలమా...

### తూతు మంత్రంగా మండల సమావేశం

### వచ్చాం వెళ్ళాం అనే రీతిలో కార్యక్రమం

### సమస్యల కోసమా లేక సానుకూలత కోసమా




రాజంపేట టౌన్, మేజర్న్యూస్: మండల సర్వసభ్య సమావేశమో లేక మాయాజాలమో తెలియదు కానీ కార్యక్రమం మొదలవడం పూర్తవడం చకచక జరిగిపోయాయి. ఎక్కడైనా మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందంటే కనీసం మూడు రోజులు ముందైనా పాత్రికేయులకి సమాచారం అందిస్తారు. అయితే రాజంపేటలో బుధవారం నాడు జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఎందుకనో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించాలని అధికారులు నిర్ణయించుకున్నట్లు ఉన్నారు. అసలు సర్వసభ్య సమావేశం జరుగుతుందనే సమాచారం కూడా ఇవ్వకుండానే కార్యక్రమాన్ని మమ అనిపించారు. మరి ఈ సమావేశంలో సమస్యలను ఎలా పరిష్కరించాలని చర్చించారో లేక తమ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో అని ఆలోచించారో తెలియదు కానీ ఎప్పుడు మొదలైందో, ఎప్పుడు పూర్తయిందో కూడా తెలియని విధంగా సమావేశాన్ని ముగించారు. అయితే ఈ సమావేశంలో ఏమి చర్చించారో, రాజంపేట మండలంలో ఉన్న సమస్యలను ఏమి గుర్తించారో, వాటి పరిష్కారానికి ఎవరెవరు ఏమేమి సలహాలు, సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారో 2లో

# పోలీస్ శాఖపై విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

- బహిరంగ మద్యపానంపై కేసులు నమోదు చేయాలి
- క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదంపై చర్యలు తీసుకోవాలి
- విజిబుల్ పోలీసింగ్ లో ప్రజల సమస్యలు పరిష్కరించాలి
- నేర సమీక్షా సమావేశంలో ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్ మేజర్న్యూస్: పోలీస్శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి .హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై విస్తృతంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలన్నారు. ఇటీవలి కాలంలో బహిరంగ మద్యపానం పై నిఘాతో నేరాల శాతం బాగా తగ్గడంతో పాటు ప్రజల నుండి డయల్ 100 కు వచ్చే ఫిర్యాదులలో గణనీయమైన తగ్గుదల నమోదయిందని జిల్లా ఎస్.పి గారు పేర్కొన్నారు. సమాజంలో నేరాల శాతం తగ్గినపుడు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నామనే భావన కలుగుతుందన్నారు. 2లో

## కార్పొరేట్ స్థాయిలో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ క్యాంపులు

### పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోండి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కార్పొరేట్ స్థాయిలో ఉచిత కంటి పరీక్షలు కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. వాటిలో భాగంగా పులివెందుల లోని స్థానిక భాకరాపురం నందు అన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు మన మిత్రులు శ్రేయోభిలాషి అయిన తిరుమల రెడ్డి కుటుంబం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కార్పొరేట్ స్థాయి ఉచిత కంటి పరీక్ష, చికిత్స మరియు కంటి ఆపరేషన్ క్యాంప్ మన పులివెందుల ప్రజల కోసం నిర్వహించడం జరుగుతున్నది. ఈ క్యాంప్ 28వ తేది ఉదయం 09:30 నిమిషాల నుంచి ప్రారంభమై 05.09.2024వ తేది వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైయస్ మదన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మున్సిపల్ రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్, కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులు ఓటూరు రసూల్,, శ్రీరాములు, రవి, పద్మనాభ రెడ్డి మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశమా.. మాయాజాలమా..

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి సమాచారం అసలు బయటకు పోక్కనే లేదు. మరి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే మండల స్థాయి సమావేశంలో చర్చించిన అంశాలు ఏమిటో అధికారులకే తెలియాలి. మరి ఇంత గోప్యంగా, హడా విడిగా మండల సమావేశాన్ని నిర్వహించవలసిన అవసరం ఏమొచ్చిందో తెలియదు కానీ లోగుట్టు మాత్రం అధికారులకు నాయకులకే మాత్రం బాగానే తెలిసుంటుంది. మొత్తానికి తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి అధికారులు చేతులు దులుపుకొని , మండల సర్వసభ్య సమావేశాలు ఈ విధంగా జరపాలని సరికొత్త పందాన్ని పరిచయం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సద్దు,సప్పిడి లేకుండా సమావేశాలు నిర్వహిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేది అటు ఉంచితే కొత్త సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు సమస్యలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై చిరంజీవి




కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు పట్టణంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. బుధవారం ఆయన పట్టణంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై వాహనాలు నిలపరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరి ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతారన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం



పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్: ఎస్ పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ నిరాశ్రయులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కడప కలెక్టరేట్ సమీపంలో నిరాశ్రయులుగా ఉన్నటువంటి వారికి భోజనాన్ని మరియు వాటర్ బాటిల్ పండ్లను పంపిణీ చేసిన ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ అనంతరం ఆయన మాట్లాడుతూ అనేకమంది కడప పట్టణ పరిసరాలలో తిరుగుతున్నటువంటి వారికి ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనదని ఇలా ప్రతి ఒక్కరూ సేవా మార్గం ద్వారా ముందుకు వెళ్లాలని కోరారు. ఎస్పీఎఫ్ ద్వారా కొంతమంది ఆకలి బాధను తీర్చగలిగాము నే తృప్తి ఉందని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎస్పీఎఫ్ ఎప్పటికీ చేస్తూనే ఉంటుందని పైడిపల్లి తెలియజేశారు ఈ కార్యక్రమం నందు కడప జిల్లా అధ్యక్షులు ముత్తన సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

## వినియోగంలోకి సంపద కేంద్రం

### పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధి హామీ పథకం కింద గతంలో నిర్మించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తెస్తున్నట్లు వేంపల్లె గ్రామ పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది సంపద కేంద్రం వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం డోజర్ ద్వారా చదును చేశారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ త్వరలో సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల సూచనల మేరకు సంపద కేంద్రం వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి, ఆ ప్రాంతాన్ని చదును చేసినట్టు వెల్లడించారు.

## నిరాశ్రాయులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప కలెక్టరేట్ సమీపంలో నిరాశ్రయులుగా ఉన్నటువంటి వారికి బిర్యానీ ప్యాకెట్లు వాటర్ బాటిల్ పండ్లను ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది కడప పట్టణ పరిసరాలలో తిరుగుతున్నటువంటి వారికి ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనదని ఇలా ప్రతి ఒక్కరూ సేవా మార్గం ద్వారా ముందుకు వెళ్లాలని కోరారు. ఎస్పీఎఫ్ ద్వారా కొంతమంది ఆకలి బాధను తీర్చగలిగాము నే తృప్తి ఉందని ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎస్పీఎఫ్ ఎప్పటికీ చేస్తూనే ఉంటుందని పైడిపల్లి తెలియజేశారు ఈ కార్యక్రమం నందు కడప జిల్లా అధ్యక్షులు ముత్తన సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత సృష్టిస్తే లైసెన్సులు రద్దు

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలో రైతులకు కావలసినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని డీలర్లు ఎవరైనా యూరియా కొరతను సృష్టించి, అధిక ధరలకు అమ్మితే అటువంటి వారిపైన తగు చర్యలు తీసుకొని, వారి లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని ముద్దనూరు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ముద్దనూరు మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అమ్మిన ప్రతి బస్తాకు నగదు బిల్లు రసీదు ఇవ్వాలని, లైసెన్సు కనపడేలా దుకాణంలో ఉండాలని డీలర్లకు సూచించారు. డీలర్లు అమ్మిన ప్రతి ఎరువు బస్తాను డి బి టి లో రైతు ఆధార్ నెంబర్ నమోదు చేసి అమ్మకాలు చేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్ లో ఉన్న స్టాక్ వివరాలు అలాగే గోడౌన్ లో ఉన్న స్టాక్ నిల్వల వివరాలు డి బి టి లో నమోదు చేసిన తర్వాత ఉన్న వివరాలకు సరిపోవాలని తెలిపారు. రైతులకు కావలసిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ ఎరువులు, భాస్వరం ఎరువులు, అందుబాటులో ఉన్నాయన్నారు. ఎలాంటి యూరియా కొరత లేదని, సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. డీలర్లు అక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

## పోలీస్ శాఖపై విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుండి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి జి.వెంకట రాముడు జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

### మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు సమావేశంలో హౌసింగ్ పై ఇంజనీర్ అసిస్టెంట్లతో ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆమె సూచించారు 13 గ్రామ పంచాయతీలలో గృహ నిర్మాణాలను వేగుంతం చేయాలని సెప్టెంబర్ లాస్ట్ లోపు త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ పై ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు .

# బైక్‌లో నుండి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



పెద్దమండ్యం : సూర్య : వంట పనికి వెళ్లి ముగించుకొని బైక్ వెనుక వైపు కూర్చొని వ్యక్తి నిద్రమత్తు లోకి జారుకోవడం వలన చిన్నమం డ్యం - పెద్దమండ్యం రహదారి సి. గొల్లపల్లి పొలిమేర దగ్గర సి. గొల్లపల్లి గ్రామం యంగం వారి పల్లికి చెందిన పెద్దప్ప నాయుడు కిందకి జారి పడిపోవడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స కొరకు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగ, గాయాలు అధికంగా ఉండటంతో 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# వైస్సార్సీపీ నాయకుని మృతికి ఆకేపాటి సంతాపం



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లె తోటపాలెం మైనారిటీ వైస్సార్సీపీ పార్టీ నాయకులు ప్రముఖ వంట మాస్టర్ జాఫర్ మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అరవపల్లెలోని మసీదుకు విచ్చేసి అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మైనారిటీ నాయకులు నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, జాఫర్ బేగ్, టైలర్ రఫీ, పార్టీ సీనియర్ నాయకులు గంపా సుధాకర్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, మధుయాదవ్, నాగేశ్వర్ రెడ్డి, నాగభూషణ సంతాపం తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రులను తనిఖీ చేసిన

## జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య



సుండుపల్లె మేజర్ న్యూస్ మండలంలోని రాయవరం సుండుపల్లి ప్రభుత్వ ఆస్పత్రులను జిల్లా వైద్య శాఖ అధికారి కొండయ్య తనిఖీ చేశారు బుధవారం సుండుపల్లి ప్రభుత్వాసుపత్రినీ రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రోజువారి ఓపి రిజిస్టర్ను ఆస్పత్రిలోని ఫార్మసీని ల్యాబ్ను నమోదు రికార్డులను పరిశీలించారు అనంతరం సుండుపల్లె వైద్యాధికారి డాక్టర్ ఫరహాన్ ఖనామ్ రాయవరం వైద్యాధికారిరెడ్డి శేఖర్ రెడ్డి సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఓపి పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని డయేరియా సీజనల్ వ్యాధులపై సూచనలు ఇస్తూ వారికి వైద్యసేవలు అందించాలని తెలియ జేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటరమణ ఎల్లమ్మ ఎంఈహెచ్ఓ వీర నారాయణ ఫార్మసిస్ట్ శివకుమార్ ఏఎన్ఎంలు ఆరోగ్యకార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

## నందలూరు ఎస్సై వెంకటేశ్వర్లు

నందలూరు, మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా, నందలూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ సర్కిల్ అరవపల్లి బంగ్లా నాగిరెడ్డిపల్లి నందు వాహనాలు తనిఖీ చేసి లైసెన్స్ లేని ఆటోలను లైసెన్స్ లేని వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.నందలూరు బస్టాండ్ సర్కిల్ నందు ఆటో డ్రైవర్లలు యూని ఫామ్ లైసెన్స్ తప్పనిసరి అని మైనర్ల లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని లేనియెడల తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి మైనర్లకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని నందలూరు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ శంకర్ నాయక్, రాముడు, హెడ్ కానిస్టేబుల్ పరమేష్, షామీర్ భాష, దిలీప్ రవితేజ శ్రీనివాసులు మహేంద్ర పాల్గొన్నారు.

# సృజనాత్మకత ప్రదర్శించడానికి హ్యాకథాన్ చక్కని వేదిక

## మిట్స్ అకాడెమిక్స్ వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదన పల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు బుధవారం ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - (ఏఐ) నిర్వహించారు.విద్యార్థులలో ఆవిష్కరణ లు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.పరిశ్రమ భాగస్వాములు అధ్యాపకులు అందించిన వాస్తవ-ప్రపంచ సమస్యలపై పని చేయడం ద్వారా విద్యార్థులు వారి సాంకేతిక సామర్థ్యాలను మరియు సృజ నాత్మకతను ప్రదర్శించడానికి హ్యాకథాన్ ఒక వేదిక అని వైస్ ప్రిన్సిపాల్ అకా డెమిక్స్ రామనాథన్ అన్నారు. విద్యావిషయక జ్ఞానం పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతోపాటు నూతన ఆవి ష్కర్తలు ప్రోత్సహించడంలో ఇలాంటి హ్యాకథాన్‌లు అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్,డేటా సైన్స్ మరియు ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ (ఐఓటీ)తో సహా పలు డొమైన్‌లలో హ్యాకథాన్ సవాళ్లను పరిష్కరించడానికి 25 బృందాలు కార్యక్రమంలో పాల్గొన్నాయని విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్ అన్నారు.సంక్లిష్ట సమస్యలకు వినూత్న రీతిలో విద్యార్థులు పరిష్కారాలను అందించారని ఆయన అన్నారు. హ్యాకథాన్ ను ఒక చిరస్మరణీయ అనుభవంగా మార్చిన భాగస్వాములు, మార్గదర్శకులు నిర్వాహకులందరి ప్రయత్నాలను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్లు డాక్టర్ హేమలత, షాహీద్ పాల్గొన్నారు.

# బి.టి కళాశాలకు శానిటరీ నాప్కిన్స్ బ్యాంక్ వితరణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం స్థానిక బి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సామాజిక సేవాసంస్థ హెల్పింగ్ మైండ్స్ సభ్యులు మరియు అధ్యక్షుడు అబూబకర్ నేతృత్వంలో సానిటరీ నాప్కిన్స్ బ్యాంక్ వితరణ చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఆర్జేడి డాక్టర్ పి.బాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ ప్రధానం చేసిన హెల్పింగ్ మైండ్స్ అధ్యక్షుడు అబూబకర్ వితరణ శీలతను కొనియాడారు.విద్యార్థులను ఉద్దేశించి అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ విద్యార్థినులు నెలసరి రోజుల్లో పాటించవలసిన శుభ్రతపైన,ఆ రోజుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపైన సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ కళాశాల విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ బ్యాం కును ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, హెచ్.సి రామ్మూర్తి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జి.చిన్నారెడ్డి అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల సమావేశం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట బిజెపి కార్యా లయంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు బాలరాజు, శివ రాజ్ ఆధ్వర్యంలో మండల కార్య కర్తల సమావేశం నిర్వహించారు. బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టారు. సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోడీ 1వ తేదీన చేపడ తారనీ, 2వ తేదీ నుంచి దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. కలిసి కట్టుగా పనిచేసే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కార్యకర్తలు తెలిపారు.

# వికలాంగుల హక్కుల సాధనకై నిర్విరామ కృషి

## - ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు యస్.మౌలాలి



మదనపల్లె,మేజర్ న్యూస్ : వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం స్థానిక మిషన్ కాంపౌండు లోని శాంతిసదన్ నందు కేక్ కట్ చేసి దివ్యాంగులకు, వృద్ధులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు యస్.మౌలాలి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో పండగ వాతావరణంలో వేడుకలు జరిగాయన్నారు. మందకృష్ణ మాదిగ చేసిన అనేక ఉద్యమాలు ఫలితంగానే వికలాంగులకు రెండు వందల పింఛన్ నుంచి 6వేలు, 10 వేలు, 15 వేల రూపాయలు పింఛన్ నేడు అందు తోందంటే అది కేవలం మందకృష్ణ మాదిగ వల్లనే సాధ్యమన్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగుల స్కూటర్లు,వివాహ ప్రోత్సాహక బహుమతి, బ్యాటరీ సైకిల్స్, వికలాంగులకు బ్యాంకు రుణాలు వంటి అనేక పథకాలు వికలాంగులకు అందుతున్నాయింటే కేవలం వికలాంగుల హక్కుల పోరాట సమితి వల్లనే సాధించడం జరిగిం దని కొనియాడారు. భవిష్యత్తులో వికలాంగుల హక్కుల సాధనకై అలుపెరగని కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈశ్వరి, నరసిం హులు, ఏ.నాగరాజ, మునిరాజ, భీమయ్య, థామస్, రెడ్డప్ప పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటిలో మహిళా ఎన్‌సిసి విద్యార్థునుల ఎంపికలు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూని వర్సిటీ, రాజంపేట నందు బుధవారం 5 ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్, తిరుపతి వారు ఎన్‌సిసి సెల క్షన్స్ ఈ విద్యా సంవత్సరం (2024-25) కు నిర్వహించారు. కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ అనూజ్ వద్వా, సుభేధర్, సింగార్ సింగ్, హవల్ దార్ రమేష్ విచ్చేసి విద్యార్థులకు మానసిక, శారీరక దృడత్వ పరీక్షలను నిర్వహించారు. ఈ శారీరక దృడత్వ పరీక్షలలో 200 మంది విద్యార్థునులు పాల్గొనగా అందులో నుంచి 90 మందిని ఎంపిక చేయడం జరిగింది. గత ఏడాది ఎం పిక కాబడిన ఎన్.సి.సి విద్యార్థునులకు నిర్వహించిన నైపుణ్య పరీక్షలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచినందున వారికి ఎన్‌సిసి బి సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. తమ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించినందుకు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రొఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవి నారాయణ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ రామ సుబ్బారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. నాగముని, సీటీఓ ఎన్ దీప్తి, ఎన్.సి.సి విద్యార్థునులు పాల్గొన్నారు.

# ఆర్.ఓ.ఫిల్టర్‌ను ప్రారంభించిన ముక్కా వరలక్ష్మీ



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమ నాయుడు తండ్రి పోలూరు నారయ్యా నాయుడు వర్ధంతి సందర్భంగా కుమారుడు కృష్ణమ నాయుడు, వారి సతీమణి చంద్రకళ సొంత ఖర్చులతో కొండంపల్లి అరుంధతివాడలో తాగునీరు ఆర్వో ఫిల్టర్‌ని వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయు డు, ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామ చంద్రయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ చుండు ఈశ్వర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు లింగుట్ల వెంకటరమణ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, లింగుట్ల అశోక్, నాగరాజు యాదవ్, కాకర్ల ప్రభాకర్, కొండేటి చెంగయ్య, ఫోలు ప్రేమకుమార్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్న ప్రసాద దాత ఏటూరు

## పదేళ్లుగా పాలకొండలో అన్నదానం





చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : దానం చేయడం అందరికి సాధ్యం కాదు అయితే కొంతమందికి మాత్రం తనకున్న సంపాదనలో కొంతమేరకు దానం చేయాలని సంకల్పం ఉంటుంది. అలాంటి దాన సంకల్పం కలవారు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. అలాంటి కోవలోనే చింతకొమ్మదిన్నె మండలం పెద్ద ముసల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధర్మ ప్రచార మండలి సభ్యులు, 16 డివిజన్ టిడిపి నాయకులు ఏటూరు రామచంద్రారెడ్డి, ఎటూరు లక్ష్మీదేవమ్మలు గత పది సంవత్సరాలుగా పాలకొండలో వెలసిన పాలకొండ్రాయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయానికి వచ్చి వెళ్లే భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు చేపడుతున్నారు. గత 10 సంవత్సరాలుగా శ్రావణమాసం ప్రారంభం నుండి, శ్రావణమాసం ముగిసేంతవరకు నాలుగు వారాలపాటు అన్నదానం చేస్తుంటారు. కడప పట్టణంలోనే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించు కుని వెళుతుంటారు. ఆలయానికి వచ్చే భక్తులందరికీ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయడంపై అనేకమంది భక్తులు ఏటూరు దంపతులకు అభినందనలు తెలప డంతో పాటు కృతజ్ఞతలు కూడా తెలియజేస్తుంటారు. గతంలో కూడా మామి ళ్లపల్లె పరిధిలోని కొన్నేపల్లి, బిఎస్ తండా, ఇందిరానగర్ తదితర ప్రాంతాలలో సొంత ఖర్చులతో రామాలయాలు నిర్మించడం రామభక్తుడుగా నిలిచారు. దైవ సేవ కార్యక్రమాలు చేయడం వల్ల భక్తులతో పాటు, జిల్లాలోని అధికారులు అనేకమంది పాల్గొని అభినందించడం జరుగుతుంది.

## పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



చింతకొమ్మదిన్నె. మేజర్‌న్యూస్ : కడప జిల్లా వివిధ స్వచ్ఛందం సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబరు 9 నుండి 23 వరకు మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలను కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళ వారం ఆయన ఛాంబర్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల పోస్టర్ లను ఆవిష్కరించారు.. కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలుగు అనర్థాలపై అవగాహన కల్పిస్తూ మరియు ర్యాలీ ద్వారా ప్రచారం చేయడంపై స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.. మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువుకున్న చదువులను నిర్లక్ష్యం చేస్తూ విద్యను కోల్పోతూన్నారు. మత్తు పదార్థాలను సరఫరా చేసేవారు అలవాటు పడిన వారు శిక్షార్హులవుతారు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్జె న్సస్ చట్టాలని చేసిందని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ, జూటూరు విజయ్ కుమార్, వసంత్, సూలం లక్ష్మీదేవి, శివశంకర్, అశోక్, సాయి, సరస్వతి, సుబ్బయ్య ఎన్వైకే వాలంటీర్స తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్న చీమలపెంట గ్రామ హరిజనవాడ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం చీమలపెంట గ్రామం హరిజనవాడ ఇటువంటి సౌకర్యం లేక అపరిశుభ్రంగా గ్రామం దర్శనమిస్తుంది ఎటు చూసినా నేల కోరిన విద్యుత్ స్తంభాలు విపరీతంగా కంప కొడుతున్న డ్రైనేజీ కాలువ కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న అంగనవాడి భవనం మూతపడ్డ ప్రాథమిక పాఠశాల పాఠశాలలో విద్యార్థులు రాకపోవడం ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం మోటివేషన్ చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉండడంతో పాఠశాలలో విద్యార్థులు మరొక పాఠశాలలో చేరడం జరిగింది పంచాయతీ అధికారులు గ్రామంలో పారిశుధ్యం పై దృష్టి సారించకపోవడం కాలవలు పూర్తిగా పూడిపోవడం ఉన్న కాలువలు మురికి నీటితో అపరిశుభ్రంగా దర్శనమివ్వడం విద్యుత్ స్తంభాలు ఈదులుగాలులకు నేలకొరిగి విద్యుత్ లైన్లెగిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని హరిజన వాడ ప్రజలు పేర్కొంటున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ పోల్ ఏర్పాటు చేయాలని అలాగే అంగనవాడి అధికారులు సెంటర్ ను బాగు చేయించాలని లేకుండా శుభ్రతగా ఉండే విధంగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పామ్ ఆయిల్ -మెగా ప్లాంటేషన్ డ్రైవ్ పై రైతులకు అవగాహన




బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలంలోని పలుగురాళ్లపల్లె రైతు సేవ కేంద్రం పరిధిలో నూనెలపై దిగుమతి భారంను తగ్గించుకొనుటకు దేశీయంగా నూనె పంటల సాగును, ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఉద్యానశాఖ, ఆయిల్ పామ్ కంపెనీ సువేన ఆగ్రో ఇండిస్ట్రీస్ సంయుక్తంగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ అనే ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం తొలిదశలో కాశీనాయన, బ్రహ్మంగారి మఠం మండలాల్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించడానికి చేపట్టపలసిన కార్యక్రమలని రైతులతో చర్చించడం, సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్దతులను, ప్రభుత్వం ద్వారా రైతులకి అందుస్తున్న ఆర్థిక పరమైన రాయితీల వివరాలను మొదలగు అంశాలపై క్షేత్రస్తాయిలో అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఈ పథకం లో బాగంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకి హెక్టార్ వక్కంటికి మొక్కలకి ఉచితంగా దాదాపు రూ. 29 వేలు విలువ కలిగిన మొక్కలని రైతులకి అందించబడునని తెలిపారు. పంటసాగుకి నాలుగు సంవత్సరాలలో రూ.21 వేలు రాయితీ రూపంలో అందిస్తారని తెలిపారు . అలాగే పంట తొలి దశలో స్వల్ప కాళిక కూరగాయ, పప్పుదాన్య పంటలని అంతర పంటలుగా సాగు చేసుకుంటే అంతర పంటల సాగుకి సంవత్సరానికి 5250 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలలో మరో 21 వేల రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ రూపంలో అందిస్తుందని తెలిపారు. అదనంగా పంట పొలం కి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం లో బాగంగా 90 నుండి 70 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఇంకా రైతుసేవ కేంద్ర సహాయకులు ఓబులేసు, కంపెనీ ప్రతినిదులు కొండా రెడ్డి , డ్రిప్ ఏరియా అధికారి జయ సుబ్బ రెడ్డి , డ్రిప్ కంపెనీ ప్రతినిధులు నారాయణ , పెంచలయ్య , రైతులు రాజేశ్వర్ రెడీ, నాగి రెడ్డి, దుగ్గి రెడ్డి, రమణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## రామాలయ గోపుర ప్రతిష్ఠ మహోత్సవం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని కుంభగిరి గ్రామపంచాయతీ ఎస్ వెంకటాపురం గ్రామంలోని ఎగువపల్లి కాలనీలో వెలసిన పురాతన రామాలయంలో బుధవారం శాంతి హోమం, శిఖర కలశ, గోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులచే నిర్వహించారు. రామాలయం గోపురం వివిధ పనులు చేపట్టుటకై పునర్నిర్మాణ పనులకు సుమారు ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో ఆలయ గోపుర నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు ఆలయ గోపురం పునర్నిర్మాణానికి టిడిపి నాయకుడు ఎన్నారై పాలకొండు రాజశేఖర్ రెడ్డి 2,50,000 రూపాయల నగదును అందించారు అలాగే బుధవారం అన్నదాన కార్యక్రమానికి 40000 వేల రూపాయలు ను వితంణ చేశారు సీతారాముల కళ్యాణం అనంతరం చదివింపులు కార్యక్రమంలో ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య 5200 దేవాలయ అభివృద్ధికి చదివింపులు చేశారు అలాగే జొన్నవరం కాలనీలో నూతన రామాలయ నిర్మాణం చేపట్టుటకై శంకుస్థాపన కార్యక్రమం గ్రామ పెద్దలు, వేద పండితులచేత చేయించారు. ఈ కార్యక్రమంలో పాల కొండు రాజగోపాల్ రెడ్డి, రెండా రఘురాం రెడ్డి, జెసిపి సుబ్బారెడ్డి, పాలకొండు సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పరమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, కాసల టైలర్ ఐవారయ్య, పోత్తపి నరసింహ, ఓబులయ్య, రమణయ్య, ఎల్లయ్య, వేణు, పరశురాముడు, మల్లెం కొండయ్య, వరికుంట గోపాల్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు మంచి జరుగుతుంది

### కాశిభట్ల కుటుంబ సభ్యులతో వైసీపీ నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: వైసిపి నాయకుడు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ సతీమణి కాశీభట్ల ప్రశాంతిని వారి కుటుంబ సభ్యులను కలిసి పరా మర్శించిన కడప జిల్లా వైసీపీ నాయకుడు ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, అనంతరం ఆయన ఇచ్చిన సమాచారం మెరకు వైయస్సార్సీపి కమలాపురం నియోజకవర్గం నాయకుడు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ కుటుంబ సభ్యులను పరామర్శించడంజరిగిందన్నరు, ఇటీవల కాలంలో సాయినాథ్ శర్మ నివాసంలోకి వెళ్లి పోలీసులు ప్రవర్తించిన తీరుపై కాసిభట్ల ప్రశాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు, తన భర్త సాయి నాథ శర్మ ఎటువంటి పరిస్థితుల్లోనైనా తప్పు చేయరని, మా కుటుంబంలో వారి పైన, మా అనుచర్ల పైన అక్రమ కేసులు పెట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిందని తెలిపారు, మీకు మీ కుటుంబ సభ్యులకు జిల్లాలోని వైసిపి నాయకులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని అధైర్యప డవద్దని భరోసా కల్పించడం జరిగిందన్నారు, అనంతరం స్థానిక సబ్ జైల్లో ఉన్న గుండం వెంకటేశ్వర్ రెడ్డి, కల్లూరు జనార్దన్ రెడ్డిలను పరామర్శించారు.

## షాదిఖానా ప్రారంభానికి సమయమెప్పుడో...?

ప్రభుత్వాలు మారినా ప్రారంభానికి నోచని షాది ఖానా



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో ముస్లిం సోదరుల సౌకర్యార్థం ఇంతకు మునుపు చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు షాదీఖానా మంజూరు కావడం జరిగింది అప్పటి నుండి షాదీ ఖానా పనులు జరుగుతూనే ఉన్నాయి ఆ తర్వాత కాలంలో జగన్ ముఖ్యమంత్రిగా రావడం గత ఐదు సంవత్సరాలు షాదీఖానా పనులు జరిగినాయి మరలా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు ఇప్పటికైనా చిట్వేలులో షాదీ ఖానా ప్రారంభానికి సంబంధిత అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలని ముస్లిం సోదరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఎక్కడ నిర్లక్ష్యం అవుతుందో తెలియదు కానీ ప్రారంభానికి మాత్రం ఇక్కడ ఆలస్యం అవుతుంది నేడు ముస్లింలు ఏదైనా పెద్ద పెద్ద ఫంక్షన్లు చేసుకోవాలన్న షాది ఖానా ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది విశాలమైన స్థలంలో ఏర్పడిన షాదీఖానా వీలైనంత తొందరగా ఈ ప్రభుత్వంలోనైనా ప్రారంభించాలని అందుకు అధికారులు రాజకీయ నాయకులు చొరవ చూపాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## అన్న అక్కడ... తమ్ముడు ఇక్కడ

వైజి బ్రదర్స్ నాటకీయ రాజకీయాలు



కురబలకోట, మేజర్ న్యూస్ అన్న ఇన్చార్జిని మార్చాలని పార్టీ నాయకులకు ఫిర్యాదు చేస్తుంటే, తమ్ముడు ఇన్చార్జి కొనసాగాలని ఇక్కడ జై కొట్టడం చూస్తుంటే ఇదేమి రాజకీయాలు రా బాబు అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అన్న అక్కడ తమ్ముడు ఇక్కడ ఉండడంతో డ్రామాలు ఆడడం వైజి బ్రదర్స్ చెల్లిందని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు చర్చించుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. వైజి బ్రదర్స్ నాటకీయ రాజకీయాలతో తెలుగు దేశం పార్టీకి చెడ్డపేరు వస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. మండల కన్వీనర్ వైజి సురేంద్ర అన్న వై జి రమణ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ను మార్చాలని విజయవాడ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికు ఫిర్యాదు చేశాడు. అతని తమ్ముడు సురేంద్ర జయ చంద్రారెడ్డి ఇన్చార్జిగా కొనసాగాలని ఆయన వెంట తిరుగుతున్నాడు. ఇన్చార్జిగా ఎవరు ఉన్న వీళ్ళ పనులు జరగాలన్నదే వీరి ఉద్దేశం. గత వైసిపి ప్రభుత్వంలో ఇదే తరహా నాట కాలు ఆడారనీ, వై జి బ్రదర్స్ గత ప్రభుత్వ ఎమ్మెల్యే, మంత్రులను కలిసిన ఫోటోలు హల్‌చల్ అయ్యాయి. మండల కన్వీనర్ వైజి సురేంద్ర జయచంద్రారెడ్డి వద్దకు వెళ్లి వీఆర్వో, టీచర్, సెక్రటరీ వంటి ప్రభుత్వ అధికారులను మార్చాలని లెటర్లు తెచ్చుకుంటూ అమ్ముకోవడంపై టిడిపి కార్యకర్తలు నాయకులు మండిపడుతున్నారు. పార్టీ అధిష్టానం ఇకనైనా చొరవ తీసుకొని వీరి డ్రామాలను అరికపలువురు కోరుతున్నారు.



## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న జనసేన నాయకులు





సుండుపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం బైరాగుట్ట వద్దదెయ్యాలభూమిలో నిర్మిస్తున్న భవనాలను అడ్డుకున్న జనసేన నాయుకులు ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుండుపల్లి మండలంలో విచ్చలవిడిగా భూ అక్రమాలు జరుగుతున్నాయి ఈరోజు బైరాగుట్ట సమీపము వద్ద గయ్యాల మాన్యంలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని అడ్డుకోవడం జరిగింది మండలంలో చాలా చోట భూ అక్రమాలు జరుగుతున్నాయి రెవెన్యూ అధికారులతో సంబంధాలు ఒప్పందాలు పెట్టుకొని వాళ్ల అండదండలతోనే ఇలా అక్రమాలకు పాల్పడుతున్నారు వీఆర్వో ఎమ్మార్వోలకు సైతం భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు భారీగా వసూలు అందడంతోనే ఏ అనుమతి లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటే అక్కడే అర్థమయిపోతుందని తూతూ మంత్రంగా రెవిన్యూ అధికారులు వస్తున్నారు పోతున్నారు తప్ప అక్రమ నిర్మాణాలు ఆపలేదని మా ముందు తూతూ మంత్రంగా వచ్చి ఆపుతున్నారే తప్ప వాళ్లకి ఎటువంటి అనుమతులు లేకుండా కూడా ఇలా దగ్గరుండి రెవిన్యూ అధికారులు ఇంత అవినీతికి పాల్పడుతున్నారని అక్రమాలకు జనసేన పార్టీ ఎప్పుడు మద్దతు ఇవ్వదని ఈ అక్రమాలు దండాలు ఆపకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎన్నో పోరాటాలు కూడా చేస్తాము ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిద్రమత్తులో నుంచి లేచి అక్రమంగా నిర్మిస్తున్న భవనాలను ఆపాలని ఆపని పక్షాన పెద్ద ఎత్తున ధర్నాలు కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తామని ఎవరైతే రెవెన్యూ అధికారులు అక్రమాలకు మద్దతు తెలుపుతున్నారు వాళ్ళపైన కూడా తగిన చర్యలు తీసుకుంటామని తూతూ మంత్రంగా లేకుండా వాళ్లపై వెంటనే చర్యలు తీసుకొని ఆ నిర్వహిస్తున్న భవనాలను తక్షణమే ఇది ప్రభుత్వ స్థలము బోర్డులు పెట్టాలని ఎమ్మార్వో దీనిపై విచారించి బోర్డులు అతి త్వరగా బోర్డులో నిర్మించాలని జనసేన మండల సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మీ నారాయణ తెలిపారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు ఒంటేరు రాజా, ఓబులేసు,సుగుణమ్మ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు సేవలు

జనరల్ మేనేజర్ ప్రభాకరన్



కలికిరిమేజర్ న్యూస్ గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు సేవలు అందిస్తున్నట్లు జిఎండి ప్రభాకరన్ తెలియజేశారు. కలికిరి మండలం, మహల్ గ్రామంలో బుధవారం సప్తగిరి గ్రామీణ బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించారు. భవన యజమాని బ్యాంకు డిపాజిటర్లను శాలువ, పూలమాలతో సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, మొదలగు బీమా పథకాల గురించి రీజనల్ మేనేజర్ పి. ప్రకాష్ రత్న బాబు క్లుప్తంగా ఖాతాదారులకు మరియు ప్రజలకు వివరించారు. మా బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాం కింగ్, యూపీఐ, ఐఎంపిఎస్ సేవలు అందుబాటులో ఉన్నవని ప్రజలందరూ వీటిని వినియోగించుకోవలసినదిగా మహల్ బ్రాంచ్ మేనేజర్ తెలియజేశారు. త్వరిత గతిన భవన నిర్మాణం చేసి బ్యాంకు అధికారులకు అందజేసిన శంకర, కృష్ణమూర్తి, లక్ష్మీదేవి, లాయర్ సజ్జల శ్రీరాములకు బ్యాంక్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మహల్ మేనేజర్ ఎన్. మస్తానమ్మ, బ్రాంచ్ సిబ్బంది, కలికిరి, కలకడ సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, సంఘమిత్రాలు, ఖాతాదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వనమహోత్సవంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా విజన్స్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ వన మహోత్సవం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్క నాటి దాని పరిరక్షించాలని, అప్పుడే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో చెట్లు లేని కారణంగానే అధిక ఉష్ణో గ్రతలు, అధిక వర్షపాతం అనావృష్టి, అతివృష్టి లాంటి జరుగుతున్నదని, ప్రతి ఒక్కరు వనమహోత్సవాన్ని ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరు వారి ఇంటి ముందరగాని వారికున్న కాళీ స్థలాల్లో కానీ, బీడుబడిన భూముల్లో, గ్రామా ల్లోని స్వచ్ఛంద సంస్థలు ఇతర ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వనమహో త్సవం ప్రతి సంవత్సరం చేపట్టి అందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వారన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఆరే వెంకటసుబ్బయ్య నాయుడు కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు రమణ, వీరప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

సచివాలయ సిబ్బందికి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశం



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ సూచించారు. బుధవారం పోతపోలు, కొత్తవారిపల్లి గ్రామ సచివాల యాలను తహసిల్దార్ ఖాజాబీతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలురికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నిరం తరం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. కోర్టు ఆదేశాల మేరకు సుమోటో కింద రిజెక్ట్ చేసిన క్యాస్ట్ సర్టి ఫికెట్ల వివరాలను ఆయన తెలుసు కున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువ పత్రాలను అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సబ్ కలెక్టర్ వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపిడిఓ సురేంద్రనాథ్



తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ సురేంద్రనాథ్ చూచించారు, ఇటీవలా డెంగ్యూ కేసులు నమోదైన దిగువపల్లిలో పర్యటించారు, అనంతరం కోసువారిపల్లిలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించారు, అనంతరం వైద్య సేవలు గూర్చి ఆరా తీసారు, వర్షాకాలంలో దోమల పట్ల వ్యాపించే జ్వరాలు, రోగాలు గూర్చి ప్రజలకు అవగాహనకల్పించాలని కోరారు, ప్రతి గ్రామంలో పర్యటించి వర్షాపు నీరు నిల్వల లేకుండా చేయాలి పరిసరాలను పరిశుబ్రంగా వుంచు కోవాలని స్థానిక ప్రజలకు చూచించారు, కార్యక్రమంలో సర్పంచి మౌలాలి, కార్యదర్శి రమణ, ఆశాలత ఏయన్‌యంలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి : ఎస్ఐ .ప్రతాప్ రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్:వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్, ఎలిమెంట్ కలిగి ఉండాలని ఎస్ఐ. ప్రతాప్ రెడ్డి తెలిపారు బుధవారం స్థానిక ఆర్ఎస్ రోడ్డు లో వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ ఎలిమెంట్ తదితర రికార్డులను పరిశీలించారు లైసెన్సు ఎలిమెంట్ లేని వారికి జరిమానా విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ ఎలిమెంట్ కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే లైసెన్స్ లేనప్పుడు ఎలాంటి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందమన్నారు దాంతో తమ కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు మరియు చిన్నపిల్లలు వాహనాలతో రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల అంచున కలసపాడు,బ్రిడ్జి !! జరా,చూడరా మహాశయా !!!

కలసపాడు మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కడప జిల్లా కలసపాడు మండలం లోని పురాతన ఎగువ సగిలేరు బ్రిడ్జి ప్రమాదాలకు అంచున ఉందని దానిపై ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తగిన మరమ్మత్తులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వైఎస్ఆర్ కడప జిల్లా చిట్ట చివరి మండలం కలసపాడు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు అయినటువంటి గిద్దలూరు ప్రాంతాన్ని కలుపుతూ ఉన్నటువంటి రహదారి తారు రోడ్డులో ప్రయాణికులు వాహనదారులు సదరు బ్రిడ్జి పైన ప్రయాణం చేసేటప్పుడు భయంతో వణికి పోతున్నారు. సదరు బ్రిడ్జి ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ రాకపోకలు సజావుగా జరుగుతున్న బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ గాని కడ్డీల నిర్మాణం గానీ కంచ గాని లేకపోవడం వల్ల చీకటి పడితే ప్రయాణికుల గుండెల్లో అలజడి మొదలవుతుంది ప్రతినిత్యం స్కూటర్లలో సైకిలలో ట్రాక్టర్లు జీవులు బస్సు లారీలు పాదచారులు ప్రయాణిస్తూ భయాందోళనకు గురవుతున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఈ బ్రిడ్జి కి అతి సమీపంలో ప్రభుత్వ వైన్ షాప్ ఐటీఐ కళాశాల, ప్రైవేట్ పాఠశాల , విద్యార్థులు ఉద్యోగులు ప్రతి నిత్యం తిరుగు తుంటారు, బ్రిడ్జి అనుకోని ఇరువైపులా పెట్రోల్ పంపులతో పాటు తెల్లపాడు రోడ్డు సెంటర్ నందు శ్రీ వీరబ్రహ్మంద్రస్వామి దేవాలయం, కల్యాణమండపం ఉన్నాయి అందువల్ల ప్రజలు ప్రతి నిత్యం సంచారిస్తుంటారు కాబట్టి సంబంధిత పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు సదరు బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి బ్రిడ్జికి ఇరువైపులా కంచ గాని, ప్రొటెక్షన్ వాలు గానీ



ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీల కంచె పూర్తిగా దెబ్బ తినడంతో పలుదపాలు స్కూటర్లు,ట్రాక్టర్లు, పశువులు జంతువులు బ్రిడ్జి పైనుండి నీళ్లలో పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి, ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బ్రిడ్జికి ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరక ముందే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి ప్రయాణికుల ప్రజల పశువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత కంటి పరీక్ష క్యాంప్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందులలోని స్థానిక భాకరాపురం నందు అన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఎన్నారై కంభం తిరుమల రెడ్డి కుటుంబం శంకర్ నేత్రాలయం చెన్నై వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్పొరేట్ స్థాయి ఉచిత కంటి పరీక్ష, చికిత్స మరియు కంటి ఆపరేషన్ క్యాంప్ ను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, తొండురూ మండల ఇంఛార్జి వైఎస్ మదన్‌మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. పులివెందుల ప్రజల కోసం నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంప్ 28.08.2024 వ తేది అనగా రేపు ఉదయం 09:30 నిమిషాల నుంచి ప్రారంభమై 05.09.2024 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుంది. అని పులివెందుల నియోజక వర్గ ప్రజలు అందరు ఈ క్యాంప్ ను సద్వినియోగ పరచుకోవాలని, కార్పొరేట్ స్థాయి వైద్యం , శాస్త్ర చికిత్స లు ఇక్కడి ప్రజలకి ఉచితంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని కంభం తిరుమల రెడ్డి ఇలాంటి సేవ కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని అభినందించారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు రసూల్, చిన్నప్ప, హాఫీజ్, పార్నపల్లి కిషోర్, నత్తి రవి, పద్మనాభ రెడ్డి,చంద్రమౌళి, రాజశేఖర్ రెడ్డి, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్: జేఎన్టీయూ పులివెందుల కళాశాల ఇంజనీరింగ్ విభాగంలో ఘనంగా జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పులివెందులలోని జేఎన్టీయూ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం నందు జేఎన్టీయూ అనంతపురం ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా "అప్లికేషన్స్ ఆఫ్ జియో స్పాటికల్ టెక్నాలజీ" అనే అంశంపై డాక్టర్ ఎం.సునందన రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్.జి.ఎం. కాలేజ్, నంద్యాల వారిచే వన్డే ఆన్లైన్ నేషనల్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ.అరుణ క్రాంతి మాట్లాడుతూ రిమోట్ సెన్సింగ్, జిఐఎస్ ఆవశ్యకతను మరియు ప్రాముఖ్యతను తెలపడం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ శాటిలైట్ ద్వారా టెక్నాలజీ డెవలప్మెంట్ గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణరెడ్డి, అధ్యాపక,అధ్యాపకేత్ర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి అనాధాశ్రమంలో భాగవత పఠనం



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురం మండలం పైడిపాలం రిజర్వాయర్ సమీపంలో శ్రీసాయి అనాధ ఆశ్రమంలో బుధవారం మొదటి రోజు భాగవత పఠనం భక్తుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమాలకు కొండాపురం మండలం లావనూరుకు చెందిన మార్కెట్ యార్డ్ జీ.నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఉద యం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం కొవరంగుట్ట పల్లె ప్రాధమిక అరోగ్య కేంద్రం పరిధిలోని లోమడలో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే, దోమలు నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజర్. ఖలీల్ భాషా, యం.ఎల్.హెచ్.పి. రెడ్డెమ్మ, అరోగ్య కార్యకర్త నూరీ ఆశా కార్యకర్తలు గంగా భవానీ, విజయనిర్మల పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2024 సాగు పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : ఖరీఫ్ 2024లో సాగు చేసుకున్నటువంటి పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల మండల పరిధిలోని యర్రబల్లి-1 రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ అధికారి నాగలక్ష్మి పర్యటించి పంట నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పంట నమోదు తమ రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి పాస్ పుస్తకము ఆధార్ పొందుపరిచి పంట నమోదు ఈ నెల ఆఖరిలోపు చేయించుకోవాలని సూచిస్తూ, క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ పెట్టుబడి రాయితీ పథకాలు వర్తిస్తాయని తెలియజేస్తూ, సెప్టెంబర్ నెల నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రతి మంగళ బుధ వారాలలో ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు సందర్శించి రైతులకు సూచనలు సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండల




వ్యాప్తంగా5,500 పంట నమోదు చేయడం పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో య ర్రబల్లి 1 రైతు సేవ కేంద్ర సిబ్బంది టి . రాఘవేంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు

# జయచంద్ర రెడ్డిపై దుష్ప్రచారం చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పై దుష్ప్రచారం చేస్తే ఉపే క్షించేదిలేదని బి. కొత్తకోట పట్ట ణంలో టీడీపీ నాయకులు హెచ్చ రిం చారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు గంజి మోహన్, చావడి కిట్టన్న, ఉలవల విశ్వ నాథరెడ్డి, పట్టా చంద్రమోహన్ రెడ్డి, తెట్టు మారెప్ప మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరుగు తున్న కొన్ని పరిణామాలను తెలుగుదేశం పార్టీని నాయకత్వాన్ని అస్థిరపరచా లన్న దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ఇక్కడ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన దాసరిపల్లి జయ చంద్రారెడ్డి మీద బురద చల్లే ప్రయత్నాలు ఇటీవల ముమ్మరం చేశారన్నారు. 2019 లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీనీ నడిపించే నాయకుడే లేకుండా కార్యకర్తలు దిక్కు లేకుండా గడపాల్సిన పరిస్థితి ఉండే దని, అప్పటి ఇన్చార్జిగా ఉన్న శంకర్ యాదవ్ ఎక్కడో బెంగళూరులో కూర్చుని మొక్కు బడిగా వచ్చి సమావేశాలు నిర్వహించేవారని ఆరోపించారు. పారిశ్రా మికవేత్తగా ఉన్న జయచంద్రారెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహించు కుం టూ రాజకీయ ఆరం గ్రేటం చేసి తొలి ప్రయత్నంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మనసు గెలుచుకొని వారి ఆశీస్సులతో తంబళ్లపల్లి కూటమి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని చేజిక్కిం చుకున్నాడని, ఇది జీర్ణిం చుకోలేని కొందరు మాజీ ఎమ్మెల్యేలు జయ చంద్రారెడ్డికి టికెట్టు రాకుండా అడ్డు పడ్డారని ఆరోపిం చారు. తంబళ్లపల్లి ఇన్చార్జిగా జయచంద్రారెడ్డి కొనసాగా లని, ఆయన నాయ కత్వంలోనే మేము పని చేస్తామని, జయచంద్ర రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు మదర్ సాబ్, మగ్గాల రవీంద్ర, ఉలవలవారిపల్లి విశ్వ నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు, నరసింహనాయుడు బాలచంద్ర, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, గుంటి కుమార్, నరసింహారెడ్డి, ఆర్ విజయ్, సుబ్బన్న, రాయల్ వెంకట శేఖర్ రెడ్డి, వెంకటరమణ నాయుడు, జి సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంకు రామచంద్ర, రంగనాథ యాదవ్, దేరంగుల ఓబులేసు, ఆది, రవి, వెంకట రమణ, సూరి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, ధన శేఖర్, దొరస్వామి రెడ్డి, విజయ్, దయ్యాలపల్లి అమర్నాథ్ రెడ్డి, ప్రభాకర్, కార్తీక్, బిజెపి గోపి, చౌడప్ప, రామాం జులు, సురేష్, కుమార్ నాయుడు, ఆదినారాయణ, శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురికి తీవ్ర గాయాలు



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే బి.కొత్తకోట మండలం, కాండ్లమడుగు గ్రామం, కోటా వూరుకు చెందిన రైతు ఈశ్వ రయ్య, ములకలచెరువు మండలం ,పెద్దపాలెం వద్ద భూమి లీజుకు తీసుకుని పంటలు సాగుచేస్తు న్నాడు. ఈ క్రమంలో బుధవారం పొలం వద్దకు బైకులో వెళుతుం డగా మార్గమధ్యంలోని పెద్దపాలెం గేటు వద్ద జింకల గుంపు బైకుకు అడ్డు రావడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108లో మదనపల్లి సర్వజన బోధనాస్పత్రికి తరలించారు.

**పెళ్లికి వెళ్లి వస్తుండగా ప్రమాదం :**

వాల్మీకిపురం మండలం,బూడిద వేడుకు చెందిన దేవేంద్ర పలమనేరు సమీపంలోని బైరెడ్డిపల్లిలో జరుగుతున్న బంధువుల పెళ్లికి మంగళవారం రాత్రి వెళ్ళాడు.పెళ్లి చూసుకొని బుధవారం తిరిగి బైకులో తిరుగు ప్రయాణం అయ్యాడు.మార్గమధ్యంలోని నిమ్మనపల్లి మండలం,మర్రిబండ మలుపువద్ద బైకు అదుపు తప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో మదనపల్లె ఆస్పత్రికి తరలించారు.

# బిసి సంఘ అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడు ఎంపిక



పెద్దమండ్యం మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం బిసి సంఘ అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడును అన్న మయ్య జిల్లా బిసి అధ్యక్షులు వై నాగేశ్వ రావు బుధవారం నియమించారు, తంబళ్లపల్లి నియోజకవర్గం బిసి అధ్యక్షు లుగా మేకల వెంకటాచలపతి, యూత్ అధ్యక్షులుగా వై నాగూరు మస్తాన్‌వల్లి నియమిచ్చారు వారు మాట్లా డుతూ బిసి హక్కులు సాధనకు తమ వంతు కృషి చేస్తాము అని పేర్కొన్నారు.

# కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : కర్ణాటక మద్యం విక్రయి స్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సెబ్ ఎస్ఐ రాముడు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మదనపల్లె పట్టణం, నీరు గట్టువారిపల్లె సమీపంలోని గంగోత్రి ఫంక్షన్ హాల్ వద్ద మహేంద్ర (41) కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందిం దన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి నిందితుని ఇంట్లో సోదాలు చేయగా 18 టెట్రా ప్యాకెట్ల కర్నాటక మద్యం పట్టుబడడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితుడిపై మద్యం అక్రమ విక్రయాల కేసు నమోదు చేసి, అరెస్టు చేశామన్నారు.

# సమాజసేవలో అలుపెరుగని శ్రామికుడు అబూబకర్ సిద్ధిక్



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : సమాజంలో ఎన్నో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ తమ కంటూ ఒక గుర్తింపు తెచ్చుకుని జాతీయ మదర్ తెరిసా పురస్కా రాన్ని అందుకున్న హెల్పింగ్ మైండ్స్ నిర్వాహకులు అబూబకర్ సిద్దిక్ జన్మదిన వేడుకలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారుల మధ్య అన్నదాన వితరణతో జరుపు కున్నారు. ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన వేడుకలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ అబూబకర్ సిద్దిక్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు ఎన్నో రకాల సేవలు అందించడమే కాకుండా ఎంతో మందికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారుల గురించి పలువురికి తెలియజేస్తూ తమ వంతు సహాయ, సహకా రాలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అంద జేశారు. కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ, ముత్తు ఆంగ్లమాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్, ఉపాధ్యాయుల బృందం చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

# చైర్మన్ చొరవతో పిచ్చి మొక్కల తొలగింపు



పెద్దమండ్యం : జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల చైర్మన్ తుమ్మల సునీత మహేశ్వర సొంత నిధుల తో పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి, అపరిశుభ్రంగా ఉన్న మైదా నం అంత బుధవారం ట్రాక్టర్తో శు భ్రం చేశారు. పాఠశాలకు కావా ల్సిన అవసరాలు సొంత నిధులతో ఖర్చు చేయడంతో పలువురు చైర్మన్‌ని అభినందించారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన తహసీల్దారు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయాల సముదాయం ఎంపీడీవో డిఆర్డిఏ ఉపాధి హామీ లైబ్రరీ విద్యా శాఖ కార్యాలయాలు అన్ని ఒకే దగ్గర ఉండడం ప్రజలకు చాలా సౌకర్య వంతంగా ఉంటుం సూర్య దినపత్రిక అనేకసార్లు ఈ సమస్యను ప్రచురిం చడం జరిగింది దాతల సహకారంతో ఏర్పాటు అయినా వాటర్ ప్లాంట్ ను తాసిల్దారు సుమని ప్రారంభించడం జరిగిందిటుంది సమస్యల కోసం ఏదైనా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు త్రాగునీటి వసతి ఇబ్బందిగా ఉండేది ఇక్కడ పరిస్థితిని గమనించిన దాతలు ఆనాల సునీల్ ప్రసాద్ అన్నదమ్ములు ఇద్దరు తమ తండ్రి కీర్తిశేషులైన ఆనాల నరసింహులు జ్ఞాపకార్థం ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించాలని సంకల్పించి నేడు వాటర్ ప్లాంట్ ను దాదాపు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించి ఏర్పాటు చేయడం జరిగింది నేడు కొన్ని పాఠశాలలో తిది భోజన ఏర్పాట్లు కూడా చేసి చేశారు. ప్రజలకు నీటి వసతి కల్పించడంతో అక్కడికి వచ్చిన ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది చింతల చలికా ప్రాథమిక పాఠశాలకు ఒక్కటి అక్కడి విద్యార్థులు ప్యూరిఫైడ్ వాటర్ తాగాలని ఉద్దేశంతో సోదరులు ఫ్రిడ్జ్ డొనేట్ చేయడం జరిగింది అలాగే చింతల చిలుక రాజు గుంట అనంపల్లి చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో కూడా నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఆనాల నరసింహులు జ్ఞాపకార్థం వారి కుమా రులు పేద ప్రజలకు అన్నదానం చేయడం గొప్ప విషయం. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శేషం రాజు సీనియర్ అసిస్టెంట్ రామ సుబ్బారెడ్డి టైపిస్టు రియాజ్ మౌలా వీఆర్వోలు భజంగరావు మహేశ్వర్ రెడ్డి భాస్కర్ సునీల్ సుధాకర్ సుబ్బరాయుడు శ్రీరాములు పార్వతి కనకరాజా ఎన్ ఆర్ కిషోర్ కుమార్ మమ్మీ డి మనీ శివరామకృష్ణ శ్రీనివాసులువీఆర్ఏలు సుధాకర్ చక్ర పాణి నరేష్ సుబ్బరాయుడు సరస్వతి వెంకటరమణ పాల్గొన్నారు

# జూదమాడుతున్న 13 మంది అరెస్ట్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు మదనపల్లె వన్ టౌన్ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ డిఎస్పి కొండయ్య నాయుడు ఆదే శాల మేరకు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు.ఈ నేప థ్యం లో మంగళవారం సాయంత్రం కాట్లాటపల్లి సమీపంలో రహస్యంగా జూద మాడుతున్న 13మందిని అరెస్టు చేసి, వారి నుండి రూ.15,720 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు.అనంతరం నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు. దాడిలో ఎస్ఐ,ఎస్టిఎఫ్ సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# పార్టీయా... రాజకీయ పునరావాస కేంద్రమా?

(మొదటి పేజీ తరువాయి)

తప్పు చేసిన వారు ఉత్తమలవుతారు ఏమో తెలియదు కానీ చాలామంది బిజెపి పై ప్రేమ లేకపోయినా తమకు రక్షణ కవచంగా ఉంటుందని పార్టీలో చేరుతున్నారని పలువురు బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వలస నాయకులతో బిజెపికి ఒరిగేది ఏంటి?**

అవకాశవాదంతో తమను తాము కాపాడుకునేందుకు బిజెపిలో చేరు తున్న నాయకుల వలన పార్టీకి ఎటువంటి లాభం ఉండదని, తిరిగి ఎన్నికల సమయానికి ఎవరి గూటికి వారు చేరుకుంటారని, కేవలం అధికార పార్టీ వలన వచ్చే ఇబ్బందులను తప్పించుకోవడానికి తప్ప, వలస నాయకుల నుండి బిజెపికి ఒరిగేదేమీ ఉండదని, దీనికి తోడు ముందు నుంచి బిజెపికి పని చేస్తున్న నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులుగా మారే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఉమ్మడి కడప జిల్లాలో అధికార పార్టీ నుండి రక్షించుకునేందుకు చాలామంది నాయకులు బీజేపీలోకి వలస బాట పట్టారు. మరి రాష్ట్రంలో టిడిపి తో పాటు బిజెపి, జనసేన పార్టీలు పొత్తులో భాగంగా అధికారాన్ని పంచుకున్నాయి. మరి టిడిపికి వ్యతిరేకంగా పనిచేసే వారిని ఇబ్బందులు గురి చేసిన వారికి బిజెపి పునరావాసం కల్పిస్తే పొత్తు పోరుగా మారే అవకాశం ఉందని, పార్టీని బలోపేతం చేసుకోవాలి కానీ, నింపుకోకూడదని మరి ఈ చేరికల వెనక ఎవరి ప్రోద్బలం ఉందో తెలి యదు కానీ, బిజెపిలో చేరికలు పార్టీకి మంచి చేస్తాయో లేక పునరావాస కేంద్రంగా మారుస్తాయో వేచి చూడాలి.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### సబ్ కలెక్టర్ నదియాదేవి



నందలూరు, మేజర్ న్యూస్ విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ నదియాదేవి హెచ్చరించారు. బుధవారం నందలూరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను రాజంపేట సబ్ కలెక్టర్ నదియా దేవి పర్యటించారు. మొదట రెవెన్యూ శాఖలోని ఫ్రీ హోల్డ్ పనులు జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఓలతో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి, పనులు సకాలంలో పూర్తి కాకుంటే ఇబ్బందులు తప్పవు అని హెచ్చరించారు. తహసిల్దార్ ఆధ్వర్యంలో పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి అని విఆర్ఓలకు సూచనలు జారీ చేశారు. పని చేయని సిబ్బందిపై వేటు తప్పదు అని ఆమె అన్నారు. డీకేటీ భూములు ఆన్లైన్ చేసే ముందు వాటి స్థితిగతులు పరిశీలించి చేయాలని, ఏవైనా అవకతవకలు జరిగితే ఉద్యోగాలు పోవడం ఖాయం అని తెలిపారు. అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ అరవపల్లి గ్రామం క్రీడా మైదానం ప్రక్కన ఉన్న తన స్థలం కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేశారని వేపగుంట సాంరాజ్, లక్ష్మి దేవి సబ్ కలెక్టర్ నదియాదేవికి వినతిపత్రం అందజేశారు. తమకు నందలూరు తహసీల్దార్ కార్యాలయంలో అర్జీ ఇచ్చిన తమకు న్యాయం జరగలేదని ఆమెకు విన్నవించారు. దానికి స్పందించిన సబ్ కలెక్టర్ తహసిల్దార్‌ను పిలిచి రేపు లోపల స్థల పరిశీలన చేసి తనకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం వారికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ అమర్నాథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, మండల సర్వేయర్ ఓబయ్య, విఆర్ఓలు, సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే - డాక్టర్ సుధా



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని వేములూరు గ్రామానికి చెందిన అట్లూరు గోపాలయ్య కుమారుడు, అట్లూరు మండల సూర్య నేటి దినపత్రిక విలేఖరి అట్లూరు తిరుపాల్, లలితల వివాహ వేడుకకు బుధవారం ఉదయం బద్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సుధా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు అనంతరం అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో మాటా మంతి కలిపారు. కడప జిల్లా సూర్య బ్యూరో ఇంచార్జ్ రంగయ్య నాయుడు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ వివాహ వేడుకల్లో వైసిపి మండల కన్వీనర్ ముదమాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, కొమ్మూరు గురుప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య , సురా గంగిరెడ్డి, గోపారెడ్డి, రాజారెడ్డి, రాష్ట్ర వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, బుర్రి రాజా యాదవ్, పొన్నవోలు సాంబశివారెడ్డి, ఎంఈఓ టు ఖాదర్ వల్లి, సిఆర్పి రమణారెడ్డి, పోతపి నరసింహ, ఈశ్వర్ రెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ముమ్మడి రమణారెడ్డి, పరుశురాముడు, వేణు, డీలర్ ఎల్లయ్య, పాత్రికేయ మిత్రులు తుమ్మలూరు మునెయ్య, లక్ష్మీనారాయణ, వెంకట్రామిరెడ్డి, ప్రద్యుమ్నారెడ్డి, కొండారెడ్డి, నాగిరెడ్డి తదితర బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర మంత్రిని కలిసిన గన్నే సుబ్బ నరసయ్య



రాజంపేట, మేజర్ న్యూస్: కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మంగళవారం కలిశారు. మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో మంత్రిని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో ఉపాధి కోసం ఎంతో మంది గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తుంటారని వారి కోసం రేణిగుంట విమానాశ్రయం నుంచి వెళ్లి, వచ్చేలా అవకాశం కల్పించాలని కోరారు.

## కనీస గౌరవం, ప్రాధాన్యతనివ్వని ఇంచార్జ్ మాకొద్దు

### మంత్రి మండిపల్లికి తంబళ్లపల్లి టిడిపి నాయకుల విన్నపం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ దాసిరిపల్లె జయచంద్రా రెడ్డిని మార్చాలంటూ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.బుధవారం అమరావతిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పెద్దమండ్యం,ములకలచెరువు మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ, పాలగిరి సిద్దా, మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,తెలుగు రైతు నియోజకవర్గం అధ్యక్షులు సుధాకర్ నాయుడు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కేశవ,రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, అవికే నాయక్ తండా సర్పంచ్ నటరాజ్ నాయక్,సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, బయ్యారెడ్డి మంత్రిని కలిసి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తంబళ్లపల్లె నియోజక వర్గం టిడిపికి కంచుకోట లాంటిదని, ఇంచార్జ్ విధానాలతో పార్టీ ఓడిపోవడం జరిగిందన్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత,కనీస గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. గత ఐదేళ్లలో వైసిపి తప్పుడు కేసులతో ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడిన కార్యకర్తలకు భరోసా ఇవ్వని ఇన్చార్జి ఎందుకని వారు నిలదీశారు. ఇప్పటికైనా తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జిని సత్వరమే మార్చాలని, లేకుంటే పార్టీ ప్రతిష్ట మరింత మసకబారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ తంబళ్లపల్లె నియోజక వర్గం నాయకుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.త్వరలోనే అక్కడ పరిస్థితులను చక్కదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారన్నారు.

## మండలంలో 5026 పింఛన్లు పంపిణీకి సిద్ధం

### ఎంపీడీవో మహబూబ్‌బీ



కలసపాడు. మేజర్‌న్యూస్. కలసపాడు మండలంలో మొత్తం పింఛన్లు 5026 మందికి పంపిణీకి సిద్ధంగా ఉన్నారని. ఎంపీడీవో మహబూబ్బి అన్నారు. వికలాంగులు. వితంతువులు. వృద్ధులు. దయాలసిస్. డప్పు కళాకారులు. వీటన్నిటిని. సెప్టెంబర్ ఒకటో తారీఖున పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని వారు అన్నారు.

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, ఇన్చార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్లో ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాలను జమ్మలమడుగు నియోజకవర్గం శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బి రామిరెడ్డి కళాశాల సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తామని జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విద్యార్థుల యొక్క భవిష్యత్తు కొరకు కావలసిన సదుపాయాలని కల్పించడంలో ముందంజలో ఉంటుందని పత్రికాముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు



కమలాపురం మేజర్‌న్యూస్ : తెలుగుభాషదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి రోజును తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల నందు తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ బాల పురస్కార గ్రహీత డీకే చదువుల బాబు హాజరయ్యారు. మొదట తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు.అనంతరం గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె.చదువుల బాబు మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పడంలో కీలకపాత్ర పోషిస్తుందని, ప్రతిచోటా తెలుగు సూర్యకాంతిలా ప్రకాశించాలని, తెలుగు సాహిత్య సౌరభాలు వెదజల్లాలని, వాడుక భాష రచనాభాషగా కాంతులు వెదజల్లాలని, సామాన్యులకు కూడా సాహిత్యం చేరువ కావాలనిఅన్నారు. గిడుగురామమూర్తి పంతులు రచయిత, చరిత్రకారుడు, సంఘసంస్కర్త మాత్రమే కాక సవరుల భాషకు లిపిని కూర్చిన మేధావి. వ్యవహారిక భాషోద్యమానికి నాయకత్వం వహించి, వెలుగు పత్రికను స్థాపించి ప్రజల వాడుకభాష రచనాభాషగా ఉండాలని అలుపెరగని పోరాటంచేసి లక్ష్యాన్ని సాధించారని అందువల్ల ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, తియ్యనైన తెలుగుభాషను ప్రతిఒక్కరూ ఆదరించాలని మన తెలుగు సాహితీ సంపదను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని, మాతృభాష చక్కగా నేర్చినవారు మిగిలిన భాషలను తేలికగా నేర్చుకోగలరని అభిప్రాయపడ్డారు. తెలుగు అధ్యాపకులు డా.పల్లాకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని నలుదిశలా చాటడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, గిడుగు రామమూర్తి పంతులు తెలుగుభాషకు చేసిన సేవ అజరామరమని వ్యవహారిక భాషోద్యమం ద్వారా ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. తెలుగు భాష తీయనిది, ఎంతో మధురంగా ఉంటుందని అందుకే ఎందరో పాశ్చాత్యులు కూడా మహనీయులు ఆస్వాదించగలిగినారని అన్నారు. తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా, దేశభాషలందు తెలుగు లెస్సగా కీర్తించడం జరిగిందని ప్రతి ఒక్కరూ మన భాషను నలువైపులా వ్యాపించేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చదువుల బాబు గారిని అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి. వినయ్ కుమార్, అశోక్ కుమార్ ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి వారి వివాహ వేడుకలో వైసిపి నాయకులు



పులివెందుల మేజర్‌న్యూస్ : నూతికోన అంబకపల్లి గ్రామం లింగాల మండలంలో శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా బండి వారి వివాహ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు వైసిపి నాయకులు హాజరయ్యారు. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్ రెడ్డి పులివెందుల నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ ఓతుర్ రసూల్ చంద్రమౌళిలు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బండి వారి బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేతులు మీదుగా బ్యూటీ పార్లర్ ప్రారంభం



కడప సిటి మేజర్‌న్యూస్ : నగరం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంపత్ ఏర్పాటు చేసిన హెయిర్ సిన్స్ బ్యూటీ పార్లర్‌ను బుధవారం కమలాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభమైంది ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ నేటి నాగరిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఫ్యాషన్ ను కోరుకోవడంలో తప్పు లేదని చెప్పారు.గతంలో ధనవంతులు , డబ్బున్న వారు మాత్రమే ఈ బ్యూటీషన్ కేంద్రాలకు వెళ్ళేవారని ప్రస్తుతం అందరికీ సహజంగా మారిందన్నారు ఇలాంటి పార్లర్లు గతంలో పెద్ద పెద్ద నగరాల్లో ఉండేవని ప్రస్తుతం ఈ ఫ్యాషన్ బ్యూటీ పార్లర్‌ను కడప నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## కలమలలో తెలుగు భాషా దినోత్సవం హర్షణీయం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: తొలి తెలుగు శాసనం లభ్యమైన కలమల్ల గ్రామంలో తెలుగు భాషా దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఇది ఎంతో శుభ పరిణామమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ జిల్లా సర్వోన్నతాధికారి లోతేటి శివశంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.కలెక్టర్ తెలుగు భాష మాధుర్యం తెలిసినవారని, తెలుగు భాషపై ఆయనకు అపారమైన పట్టుందని, అలాంటివారు మన జిల్లాకు కలెక్టర్ రావడం నిజంగా తెలుగు భాషాభిమానులందరికీ చాలా సంతోషకరమైన విషయం అన్నారు. నేడు తెలుగుకు తెగులు పట్టింది అనే మాట వాస్తవమే. దేశ దేశాలలో తెలుగు సభలు అద్భుతంగా జరుగుతున్నా ఆంధ్రప్రదేశ్‌లో అంతంత జరగడం బాధాకరం. ప్రతి ఒక్కరూ మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలని అప్పుడే తెలుగు భాషను మనం రక్షించుకోగలమని హితవు పలికారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### మట్టివిగ్రహాలనే పూజించాలి : జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా మన జిల్లా ప్రసిద్ధి చెందిందని,అన్ని మతాల ప్రజల సహకారంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టివిగ్రహాలనే పూజించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే సౌండ్ సిస్టం ఏర్పాటుచేసుకోవాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ సమస్యలు పరిష్కరించండి

### హోంమినిస్టర్ అనితతో ఎస్సీసెల్ అధ్యక్షుడు మల్లేసు



కడప మేజర్‌న్యూస్: వెలగపూడి సచివాలయంలో హోంమినిస్టర్ వంగలపూడి అనితను గౌరవపూర్వకంగా బుధవారం కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపాటి మల్లేసు కలిశారు, ఆయన ఇచ్చిన వివరాల మేరకు 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీలపై జరిగిన అరాచకాల గురించి వివరించడం జరిగిందన్నారు, ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల భూములను వారికి తెలియకుండా ఆన్లైన్లో పేర్లు మార్చుకొని దోచుకోవడం జరిగింది వాటిపై ప్రత్యేక టీం ఏర్పాటు చేసి పరిశీలించి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాలకు అన్యాయం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి తగిన న్యాయం చేయాలన్నారు, దీనిపై హోం మినిస్టర్ అనిత స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక టీం ఏర్పాటు చేస్తుందని న్యాయం జరుగుతుందన్నారు..

## సీఐ జీవన్ గంగానాథ్ బాబుని కలిసిన వైకాపా నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల టౌన్ నూతన సీఐ జీవన్ గంగానాథ్ బాబుని పెన్నా సిమెంట్ జూనియర్ ఆఫీసర్ ప్రభాకర్, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభా గం కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, ఎంఆర్‌పిఎస్ కొండాపురం అధ్యక్షుడు రామ కృష్ణ, తాడిపత్రి ఐటిఐ ప్రిన్సిపల్ నరసింహచారి, హాస్పిటల్స్ సూరి, రఫీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ గంగానాథ్ బాబు మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దగా చేసుకోకుండా తమ దృష్టికి తీసుకువస్తే వాటి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## క్రీడల్ని ప్రోత్సహించడం ఎల్ఐసి విధానం

### ఘనంగా ప్రారంభమైన ఎల్ఐసి జోనల్ చెస్, క్యారమ్స్ టోర్నమెంట్

### సీనియర్ డివిజనల్ మేనేజర్ జి కే ఆర్ వి రవికుమార్




కడప అగ్రికల్చర్ మేజర్‌న్యూస్ : ఎంతో చరిత్ర కలిగిన కడపలో ఎల్ఐసి ప్రతిష్టాత్మకమైన జోనల్ చెస్, క్యారమ్స్ నిర్వహించే అవకాశం మరోసారి రావడం తమకు గర్వకారణం అని లిఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జికెఆర్వి రవికుమార్ అన్నారు. కడప నగరంలో స్థానిక శ్రీనివాస రెసిడెన్సీలో ఆంధ్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి 80 మంది పాల్గొన్న జోనల్ చెస్ క్యారమ్స్ టోర్నమెంట్లని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. లిస్పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సభ్యులు జే సురేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చెస్ లో చాలా విప్లవాత్మక పరిణామాలు సంభవిస్తున్నాయని, భారతదేశం, ఎల్ఐసి క్రీడాకారులు అంతర్జాతీయ యువనిక మీద తమ సత్తా ప్రదర్శిస్తున్నారని అన్నారు. మేనేజర్ పిఅండ్ఐఆర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కూడా కడప ఎల్ఐసి జోనల్ టోర్నమెంట్లను ఘనంగా నిర్వహించిందన్నారు. ఇందులో విజేతలు ఎల్ఐసి జాతీయ పోటీలలో పాల్గొంటారని అన్నారు. లిక్యారమ్స్ అంతర్జాతీయ క్రీడాకారిణి అపూర్వలి క్రీడాకారులచే క్రమశిక్షణను, క్రీడా స్ఫూర్తిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జోనల్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ సభ్యుడు శర్మ, చీఫ్ రెఫరీ జలీల్, చీఫ్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్ నాయుడు, సంఘాల ప్రతినిధులు రఘునాథరెడ్డి, చంద్రపాల్, సంజయ్ కుమార్, రామాంజనేయులు, రెడ్డి భాస్కర్, అధికారులు లక్ష్మీనారాయణ, రమేష్ బాబు, బాబు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు రఘు, అక్బర్ బాషా, వీరయ్య, మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్యలు గాలికి వదిలేసారు




పులివెందుల అర్బన్ మేజర్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ని డ్రైనేజీ సమస్యలను చూసి చూడనట్లు గాలికి వదిలేసారని, టిడిపి జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల డ్రైనేజీ పాలకులు కడప ఎంపీ పులివెందుల ఎమ్మెల్యే పులివెందుల మున్సిపాలిటీ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి డ్రైనేజ్ ని మొత్తం వదిలేసారు. మరి ఇప్పుడున్న కౌన్సిలర్లు మావల్ల కాదు అని రాజీనామా చేస్తే మేము తెలుగుదేశం గవర్నమెంట్లో మంత్రి నారాయణ దృష్టికి పులివెందుల టౌన్ సమస్యలన్నీ తీసుకుపోయి ప్రజలకు దగ్గరగా పాలన ఎట్లుంటుందో చేసి చూపిస్తాము తెలుగుదేశం పార్టీ నాయకులం. ఈ డ్రైనేజీ సమస్యలు ఒకటే కాదు తాగునీరు గాని రోడ్లు మరుమత్తులు గాని కొన్ని చోట్ల రోడ్లే లేకుండా బిల్లులు కూడా చేశారు. తొందర్లో ప్రతిదానిపై ఎన్క్వైరీ ఉంటుంది. అప్పుడున్న కమిషనర్ నరసింహారెడ్డి ఏమేమి పనులు చేసారో అవన్నిటి మీద కూడా ఎన్క్వైరీ తొందర్లోనే వేస్తాం. మరి ఇప్పుడు వీధిలైట్లు గాని డ్రైనేజీ పనులు గాని ఇవన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నడి రోడ్లో నలంద స్కూలు మార్గం లో స్కూల్ పిల్లలు , ప్రజలు తిరిగే చోట ఈ విధంగా ఉంది అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని తెలియజేస్తున్నామని టిడిపి జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్ర రెడ్డి తెలిపారు.